తెలుగువన్.కామ్
Your Motherland On The Net

Orlando is Ready For 'NATS' Shows

# సర్వహంగులతో ముస్తాబవుతున్న 'నాట్స్' వేడుకలు



అమెరికాలో తెలుగువారిలో ప్రస్తుత చర్చనీయాంశమైన విషయం జులైలో 'నాట్స్' తలపెట్టబోతున్న తెలుగు సంబరాలు. ఇప్పటికే అనేక సార్లు 'తానా', 'ఆటా' సభలకు వెళ్ళిన తెలుగు వారికి క్రొత్తదనం కోసం ఈసారి తెలుగుసంబరాలకు భారీగా తరలి వెళుతున్నట్లు తెలుస్తుంది. అనేక రాష్ట్రాలనుంచి వేలాదిగా ఈ సంబరాలకు పలువురు తెలుగువారు హాజరవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.



'నాట్స్' చేస్తున్న ప్రచారం వల్ల అయితేనేమీ, 'నాట్స్'కు వస్తున్న 'స్టార్' అట్రాక్షన్ వల్ల అయితేనేమీ తెలుగువారిలో ఈ సంబరాలపై ఆసక్తి రోజురోజుకు పెరుగుతున్నది. తానా, ఆటా తర్వాత మూడవ జాతీయ సంస్థగా ఎదిగిన 'నాట్స్', ప్రతిష్ఠాత్మకంగా తెలుగు సంబరాలను 2009 జులై 2, 3, 4 తేదీలలో ఆర్లాండోలో తలపెట్టనున్నది. 'నాట్స్' ఎవ్వరికీ పోటీ కాదంటూనే భారీగా 'తానా' సభలకు వెళుతున్న తెలుగువారిని ఆకర్షిస్తున్నది. తెలుగువారు కూడా క్రొత్తదనం కోసం, ఫ్లోరిడా పరిసర ప్రాంతాలను సందర్శించటంకోసం ఆర్లాండో వైపుకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది. అందుబాటులో ఉన్న రేట్లు, ఎంచుకున్న ప్రాంతం, కార్యక్రమాలలో వైవిధ్యం మొదలైన అంశాలు తెలుగు సంబరాలకు ఒక ప్లస్ పాయింట్‌గా తయారయ్యాయి.






సంస్థ స్థాపన వెనుక ఉన్నవారి ఉద్దేశ్యాలు ఏమైనా, నాట్స్ స్థాపన జరిగాక సెయింట్ లూయిస్ బాధితులను, చికాగో విద్యార్థులను ఆదుకునే విషయంలో 'నాట్స్' చూపిన చొరవ, వేగం వల్ల ఈ సంస్థకు మంచి పేరు వచ్చింది.

నాట్స్ తన ప్రధాన లక్ష్యాలు గా ఈ క్రిందివాటిని పేర్కొంటున్నది :

- అమెరికాలోని సాటి తెలుగువారికి ఎలాంటి అవసరం వచ్చినా అందుబాటులో ఉండటం...
- మాతృభూమి అయిన ఆంధ్రప్రదేశ్‌తో బంధాన్ని బలపరచుకోవటం...
- తెలుగుభాషను, సంస్కృతిని పరిరక్షిస్తూ తర్వాతి తరాలవారికి అందజేయటం...సుమారుగా '50' దాకా ఉన్న అన్ని అమెరికా తెలుగు సంస్థలు ఇలానే చెప్తున్నప్పటికీ, ఆచరణలో 'నాట్స్' ముందు ఉండటంవల్ల ఈ సంస్థకు మంచి పేరు వస్తున్నది.'నాట్స్' ఏర్పాటు కొన్ని సంఘటనల పర్యవసానంగా జరిగినా, ఏర్పాటైన తర్వాత సంస్థ వృద్ధి చెందుతున్న తీరు చూస్తుంటే తెలుగు వారికి రాబోయే కాలంలో మంచి సేవలు అందించే దిశగా'నాట్స్' పయనిస్తుందని అర్థంచేసుకోవచ్చు.



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ తివారీ చేతులమీదుగా ఆవిష్కరణ అయిన, చక్కటి **Website** ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ, సేవా కార్యక్రమాలలో ఒక వినూత్నరీతిలో ముందుకు సాగుతూ ఇప్పుడు 'తెలుగు సంబరాలను' అతి భారీస్థాయిలో నిర్వహించటానికి ప్రయత్నిస్తున్న 'నాట్స్'కు మంచి భవిష్యత్తు ఉన్నట్లు గోచరిస్తున్నది.



అన్ని రకాల కార్యక్రమాల సమాహారంతో కూర్పు చేయబడిన తెలుగు సంబరాలకు వేలాదిగా వస్తున్న తెలుగువారిని 'మూడు' రోజుల పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ముంచెత్తడానికి నిర్వాహకులు పూర్తిస్థాయిలో శ్రమిస్తున్నారు."ఏ కార్యక్రమమైనా చక్కటి వాతావరణంలో, మంచి ఆతిథ్యం అందిస్తూ సృజనాత్మకతతో కూడిన వినోదం అందిస్తే జయప్రదం అవుతుందని" 'నాట్స్' అధ్యక్షుడు శ్రీ నాదెళ్ళ రణకుమార్ తెలియజేశారు.శ్రీ రణకుమార్ నాదెళ్ళ ముక్కుసూటి మనిషి అని, చెప్పింది చేసే తత్వం నిండుగా ఉన్నదనే విషయం దాదాపు అమెరికా అంతా తెల్సు. 70 సంవత్సరాల వయస్సులో కూడా 30 సంవత్సరాల వయస్సులో ఉండే ఉత్సాహంతో రోజుకు 15 గంటల వరకు పనిచేస్తున్న వారి పని తీరు చూస్తుంటే కార్యక్రమాలను పూర్తి స్థాయిలో జయప్రదం చేయటానికి వారు ఎంతగా నిమగ్నమయ్యారో అర్థం అవుతుంది.



తెలుగు సంబరాల గురించి, వారి వ్యక్తిగత జీవితం గురించి తెల్సుకోవాలంటే తెలుగువన్ వారితో జరిపిన ఇంటర్వ్యూ చూడండి. Click Here to watch Interview (real media file)



స్వామి చిదాత్మానంద వారి హస్తాలతో ప్రారంభం కానున్న సంబరాల్లో ఫ్లోరిడాగవర్నర్ చార్లీ క్రిస్ట్ ప్రారంభోపన్యాసం చేస్తారు.సరస్వతీ పుత్రులైన అవధానులు నిర్వహించనున్న అవధాన ప్రక్రియల వల్ల ఆటు విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడా అందనున్నది.స్పాంటేనిటీకి మారుపేరైన ఉదయభాను ఈ సంబరాలకు యాంకర్‌గా వ్యవహరించనున్నారు. భారీ సన్నాహాలతో ప్రత్యేకంగా రూపొందించుకున్న టీంతో వస్తున్న యం.యం. కీరవాణి ఓర్లాండోను తన సంగీత సాగరంలో ముంచెత్తాలని చూస్తున్నారు. శివమణి 'డ్రమ్ బీట్స్' దగ్గరనుంచి యువత 'హార్ట్ బీట్' పెంచే నమిత, నిఖితల డాన్సుల దాకా ఈ సంబరాలు ఆద్యంతం తెలుగువారిని మరో లోకంలో విహరింప చేసేలా సన్నాహాలు చేస్తున్నామని సంబరాల ప్రతినిధులు తెలియ చేస్తున్నారు.



**Main stage programes** ఈ క్రింది విధంగా ఉండనున్నాయి :

**Thursday, July 2, 2009**

**8:00 PM - 9:30 PM**
**Banquet**
**9:30 PM - 11:30 PM**
**Entertainment**
Folk Songs by Vandemataram Srinivas
Poems and Ghantasala Songs by Chandrateja
Poetry by Tanikella Bharani
Monologue by Sai Kumar
Mimicry by Jitendra

**Friday, July 3, 2009**

**9:00 AM - 12:00 PM**
**Inaugural Program**
"Service to Society" by Swami Chidatmananda
Invited Speaker - Governor Charlie Crist
Dance Ballet, "Telugu Thalli - Telugu Tejam"
Ashta Diggaja Sahithi Vaibhavam
**12:00 PM - 1:30 PM Lunch**
**1:30 PM - 5:30 PM**
**Cultural Program**
Dances, Songs and Skits by Young Artists from North America
Kuchipudi Dance Ballet, "Kalyana Rukmini"
**5:30 PM - 7:00 PM Dinner**
**7:00 PM - 11:30 PM**
**Entertainment**
Fashion Show
Miss America Telugu Sambaralu 2009 Pageant
Mimicry by Jitendra
Dances by Siya and Sanjana
Telugu Ghazals by Ghazal Srinivas
Comedy Skits by Ali, Tanikella Bharani, Sivaji Raja, Jayaprakash Reddy, Chittibabu, Hema, Jayalalitha, Sana
"Kunthi Vilapam" by Sai Kumar and Sana
Drumming Performance by Sivamani

**Saturday, July 4, 2009**

**9:00 AM - 12:00 PM**
**Spiritual Program**
"Preservation and Protection of Hindu Way of Life" by Dr. Subramanian SwamySwami Chidatmananda
**Cultural Program**
Dances, Songs and Skits by Young Artists from North America
**12:00 PM - 1:30 PM Lunch**
**1:30 PM - 5:30 PM**
**Cultural Program**
Dances, Songs and Skits by Young Artists from North America
"Avadhana Panditha Cine Hasya Kavi Sammelanam"
**5:30 PM - 7:00 PM Dinner**
**7:00 PM - 11:30 PM**
**Entertainment**
Folk Songs by Vandemataram Srinivas
Dances by Nikitha and Namitha
Comedy Skits by Telugu Movie Artists
Musical Concert by M.M. Keeravani Group

మరిన్ని వివరాలను తమ వెబ్‌సైట్‌లో(www.sambaralu.org) ఉంచామని 'నాట్స్' పబ్లిక్ రిలేషన్స్ ఛైర్‌పర్సన్ శ్రీ శ్రీధర్ అప్పసాని తెలియచేసారు.